విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం
శ్రీ సత్యసాయి
5
బుధవారం 14 మే 2025

# జవాన్ మురళి నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి

- దేశ రక్షణ కోసం ప్రాణాలను కోల్పోయిన మురళి నాయక్
- మురళి నాయక్ కుటుంబ సభ్యు పరామర్శించిన మాజీ సీఎం
- మురళి నాయక్ కుటుంబ సభ్యులను అన్ని విధాలు ఆదుకుంటాం వైఎస్ జగన్
- 25 లక్షల రూపాయలు ఆర్థిక సాయం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్






గోరంట్ల, మే 13 (అనంత ప్రభ)
శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలం కల్లీ తండాలో వీర జవాన్ మురళి నాయక్ కుటుంబ సభ్యులను మంగళవారం రోజున వైసిపి అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మురళి నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా రాప్తాడు నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వెంటే రాప్తాడు నియోజకవర్గం నుండి వీర జవాన్ మురళి నాయక్ కు ఘన నివాళి అర్పించడానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ దేశ రక్షణ కోసం ఆపరేషన్ సింధూరలో భాగంగా విరోచితంగా పోరాడి దేశ రక్షణ కోసం తన ప్రాణాలు సైతం త్యాగం చేసిన మురళి నాయక్ కుటుంబ సభ్యులైన శ్రీరామ్ నాయక్, జ్యోతి బాయ్, కుటుంబ సభ్యులను పరామర్శించి వీర జవాన్ మురళి నాయక్ కు ఘన నివాళులు అర్పించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. జవాన్ మురళి నాయక్ కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని అన్ని విధాల ఆదుకుంటామని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున 25 లక్షల రూపాయలను ఆర్థిక సాయం అందిస్తామని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి భరోసా ఇచ్చారు. మురళి నాయక్ దేశం కోసం, దేశ రక్షణ కోసం విరోచితంగా పోరాడి తన ప్రాణాలు సైతం త్యాగం చేసిన మురళి నాయక్ దేశం ఎప్పటికీ రుణపడి ఉందని వైఎస్ జగన్ అన్నారు. వీర జవాన్ మురళి నాయక్ దేశానికి ఒక స్ఫూర్తిదాయకమని ఆయన రుణం ఎన్నటికీ తీర్చుకోలేమని మురళి నాయక్ దేశానికి ఒక స్ఫూర్తిదాయకమని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. మురళి నాయక్ ఆత్మ శాంతి చేకూరాలని ప్రగాఢ సాన-ుభూతిని తెలియజేస్తూ ఘన నివారణ అర్పించారు. తన ప్రాణాలను త్యాగం చేసిన మురళి నాయక్ ఆంధ్ర రాష్ట్రం రుణపడి ఉంటుందని ఆయన అన్నారు. దేశ రక్షణలో దేశాన్ని కాపాడే సందర్భాలలో యుద్ధంలో మరణించిన దేశం కోసం ప్రాణాలను త్యాగం చేసిన ప్రతి జవాన్ కు 50 లక్షల రూపాయలు ప్రకటించే ఏర్పాటను మొట్టమొదటిసారిగా వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకురావడం చాలా సంతోషంగా ఉందని అదే బాటలోనే అదే సాంప్రదాయంలోని ఇప్పుడున్నటువంటి ప్రభుత్వం మురళి నాయక్ కు 50 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందించడానికి ముందుకు వచ్చినందుకు వైయస్ జగన్మోహన్ రెడ్డి కృతజ్ఞతలు చేశారు. జవాన్ మురళి నాయక్ కుటుంబ సభ్యులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున అన్ని విధాలుగా అండగా ఉంటామని యుద్ధభూమిలో విరోచితంగా పోరాడి ప్రాణాలు కోల్పోయిన మురళి నాయక్ ను మళ్లీ తీసుకు రాలేకపోయినా వారి కుటుంబ సభ్యులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్ని విధాల అండగా ఉండే కార్యక్రమాలు చేపడతామని దేశం కోసం ప్రాణాలను త్యాగం చేసిన మురళి నాయక్ ఆత్మ శాంతి చేకూరాలని ఆ దేవున్ని కోరుకుంటూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు

## ధర్మవరంలో మైనార్టీల జోలికి వస్తే ఊరుకునేది లేదు

ధర్మవరం, మే 13 (అనంత ప్రభ)
ధర్మవరం నియోజకవర్గంలోనే కాకుండా రాష్ట్రంలో ఎక్కడ ముస్లింల అస్తిత్వానికి ప్రమాదం వచ్చినా.. అక్కడ నేను ఉంటానని పరిటాల శ్రీరామ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ధర్మవరం సమీపంలోని ఒక దాబాలో సోమవారం రాత్రి జరిగిన ఘటనకు సంబంధించి ఆయన స్పందించారు. కొందరు వ్యక్తులు దాదాఖలందర్ పై దురుసుగా వ్యవహరించారు. ఈ సంఘటన మీద రాత్రి వేళ ముస్లింలు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న పరిటాల శ్రీరామ్ వెంటనే స్థానిక సీఐ,, డీఎస్పీలకు ఫోన్ చేసి మాట్లాడారు. ఈ ఘటనలో ఎవరున్నా వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అయితే ఈ విషయాన్ని కొందరు తప్పుదోవ పట్టిస్తున్న నేపథ్యంలో పరిటాల శ్రీరామ్ స్పందించారు. ఈ విషయంలో పోలీసులను పూర్తి స్వేచ్ఛగా చర్యలు తీసుకోవాలని తాను కోరినట్లు వివరించారు. దీంతో పోలీసులు కూడా వెంటనే కేసులు నమోదు చేసి తగు చర్యలు తీసుకుంటున్నారన్నారు. అయితే తాను ఇంత వేగంగా స్పందిస్తానని కొందరు వ్యక్తులు ఊహించి ఉండరని.. ఈ గొడవను తమకు అనుకూలంగా మార్చుకునేందుకు వారు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయన్నారు. తాను ఇంత వేగంగా స్పందిస్తానని వారు కూడా ఊహించి ఉండరని ఈ విషయంలో వారికి బాధ కూడా అయి ఉండొచ్చని శ్రీరామ్ వ్యాఖ్యానించారు. ఇవే కాకుండా ధర్మవరంలో ముస్లింలకు ఏ కష్టం వచ్చినా పరిటాల శ్రీరామ్ ముందుంటాడని స్పష్టం చేశారు. తమ కుటుంబానికి ముస్లింలతో ఎంతో అవినాభావ సంబంధం ఉందని.. తాను ఆంజనేయ స్వామిని ఎలా ఆరాధిస్తానో అల్లాను కూడా అలాగే ఆరాధిస్తానని శ్రీరామ్ స్పష్టం చేశారు....

శ్రీరామ్ అర్ధరాత్రి వేళ ఫోన్ చేసి నాకు అండగా నిలిచారు... దాదా ఖలందర్




సోమవారం రాత్రి మామిళ్ళపల్లి వద్ద ఉన్న డాబాలో తన పట్ల కొందరు వ్యక్తులు అనుచితంగా వ్యవహరించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న మా స్నేహితులు నాకు అండగా నిలిచారు. అదే సమయంలో పరిటాల శ్రీరామ్ కూడా అర్ధరాత్రి 12 గంటల సమయంలో ఫోన్ చేసి నాకు అండగా నిలిచారు. ఈ ఘటనలో పోలీసులు కేసు నమోదు చేసి చర్యలు తీసుకునే విధంగా చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు. పరిటాల శ్రీరామ్ తనకు ఆ విధంగా అండగా నిలిచినందుకు ఆయనకు ప్రత్యేకంగా ధన్యవాదాలు..

## అనంతపురం అర్బన్ నియోజకవర్గంప్రజలకు,ధన్యవాదములు కూటమి.యమ్.యల్.ఏ.దగ్గుపాటి

అనంతపురం, మే 13 (అనంత ప్రభ)
అనంతపురం ఈరోజు తెలుగుదేశంకార్యాలయం నందు కూటమి.యమ్.యల్.ఏ.దగ్గుపాటి పత్రిక ముఖంగా తెలుపుతూ ఈ రోజు మే 13%ా% నేను ఎప్పటికీ మర్చిపోలేని రోజు. గత సంవత్సరం ఇదే రోజున మీరు నాపై నమ్మకం ఉంచి ఓటు వేసి, నాకు అఖండ విజయాన్ని అందించి,పట్టణ ప్రజా సేవకు ఒక గొప్ప అవకాశం ఇచ్చారు.

మీ విలక్షణమైన తీర్పుతో కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశాన్ని ఇచ్చారు. ఈ విజయాన్ని సాధించడానికి మీరు చూపిన ఆదరణకు, మమ్మల్ని నమ్మి ఇచ్చిన ఆమోదానికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు.

ఈ గడిచిన సంవత్సరంలో మీ నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు నేను నిత్యం ప్రజలకోసంవారి సమస్య లను నా సమస్య గా అనునిత్యం కృషి చేస్తున్నాను. మీరు చూపిన ప్రేమ, ఆదరణ, విశ్వాసం నాకు శక్తిని ఇచ్చాయి. ప్రజల కోసమే పని చేయాలి అన్న అభిమానం నాకు ప్రతి రోజూ ప్రేరణగా మారింది.



ఈరోజు, మన ప్రజాస్వామిక విజయానికి గుర్తుగా, నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మీరు చూపిన ఆశీర్వాదం ఎల్లప్పుడూ నా మీద ఉండాలని కోరుకుంటున్నాను.వాల్సిన అవసరం ఉంది. దీనిపై అధికారులు ప్రజా ప్రతినిధులు వెంటనే చర్యలు తీసుకోవాలి లేని ఎడల బహుజన సమాజ్ పార్టీ ఉద్యమ రూపంలో సమాధానం చెబుతుందని తెలియజేస్తున్నాం


## యాడికిలో సేఫ్టీ డ్రైవర్స్ సమావేశం

యాడికి, మే 13 (అనంత ప్రభ )
యాడికి మండల కేంద్రంలోని కోన రోడ్డు సర్కిల్ వద్ద సేఫ్టీ డ్రైవర్స్ సమావేశాన్ని యాడికి మండల డ్రైవర్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఫౌండర్ సౌత్ ఇండియా ప్రెసిడెంట్ ఎస్ అన్వర్ భాష ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్ రామకృష్ణ యాదవ్ ఆంధ్రప్రదేశ్ ప్రెసిడెంట్ కిషోర్ కుమార్ గుత్తి సెక్రటరీ ఎస్ భాష పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ సేఫ్టీ డ్రైవర్ అసోసియేషన్ అనేది ఒక సంస్థని ఇది డ్రైవర్ల భద్రతను ప్రోత్సహించడానికి మరియు వారి హక్కులను కాపాడడానికి పనిచేస్తుందని ఈ అసోసియేషన్ ద్వారా వివిధ కార్యక్రమాలు శిక్షణలు మరియు సమావేశాలను నిర్వహిస్తుందని ఇవి డ్రైవర్ల కోసం భద్రతను మెరుగుపరచడానికి సహాయపడతాయని తెలుపుతూ, ఈ అసోసియేషన్ యొక్క ముఖ్య లక్ష్యాలు డ్రైవర్లు రోడ్డుపై మరియు వారి పని చేయు ప్రదేశంలో సురక్షితంగా ఉండేలా చూడడం వారి సమస్యలను పరిష్కరించడం, డ్రైవర్లు ఎన్నో రూపాలలో ప్రజలకు అధికారులకు రాజకీయ నాయకులకు మరియు ప్రతి ఒక్కరికి ఈ రంగం ద్వారా ఎన్నో గొప్ప సేవలు అందిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఎంతో ఆదాయం తెచ్చే డ్రైవర్లను గుర్తించేందుకు డ్రైవర్ల కంటూ ఒకరోజు అనగా డ్రైవర్స్ డే గా అధికారికంగా క్యాలెండర్ రూపంలో ప్రకటించాలని, డ్రైవర్స్ కి ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తద్వారా డ్రైవర్లకు కావలసిన వనరులను ప్రభుత్వమే సమకూర్చాలని, ప్రమాదవశాత్తు డ్రైవర్ చనిపోతే అతని కుటుంబానికి తక్షణమే 25 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందచేయాలని, ప్రతి ఒక్క డ్రైవర్ కు స్థలం లేదా ఇల్లు నివసించడానికి ప్రభుత్వం మంజూరు చేయాలని, డ్రైవర్స్ కు జీవిత బీమా 25 లక్షల రూపాయలను ఇన్సూరెన్స్ పాలసీని ప్రభుత్వమే ఉచితంగా కల్పించాలని, డ్రైవర్లు డ్యూటీ నిమిత్తం బయటకు తీసుకుని వెళ్లినప్పుడు చిన్న చిన్న కారణాలవల్ల డ్రైవర్లను దూషించడం, అలాగే డ్రైవర్ల మీద చేయి చేసుకోవడం మరియు డ్రైవర్ల ప్రాణాలను సైతం తీస్తున్నారని ఇటువంటి చర్యలకు పాల్పడిన వారిపై ప్రభుత్వం కఠినంగా శిక్షించి పోలీసుల ద్వారా రక్షణ భద్రతను కల్పించాలని, 50 సంవత్సరాలు పూర్తయిన డ్రైవర్లకు ప్రభుత్వం 10000 రూపాయలు నెలకు పింఛన్ రూపంలో మంజూరు చేయాలని, డ్రైవర్స్ మరియు వారి కుటుంబాలకు ప్రత్యేక హెల్త్ కార్డు మంజూరు చేసి ఎటువంటి వైద్యమైనా డ్రైవర్లకు ప్రతి హాస్పిటల్ నందు ఉచితంగా ప్రభుత్వమే వైద్యము ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓగేటి శ్రీరాములు, ఏ రసూల్, పఠాన్ ఫరూక్, వెంకటయ్య, కంబగిరి, ఎస్ రసూల్, మహమ్మద్, శ్రీనివాసులు, బాబ్జి తదితర డ్రైవర్లు పాల్గొన్నారు



## అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోండి

యాడికి, మే 13 (అనంత ప్రభ )
యాడికి మండల కేంద్రంలోని చందన రోడ్డులో మంగళవారం రాత్రి గాలి వానకు దెబ్బతిన్న నిమ్మ తోట రైతు గొడ్డుమర్రి బయన్న, రమేష్ పొలాన్ని ఏపీ రైతుసంఘము సిపిఐ అధ్వర్యములో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు వి వెంకటరాముడు యాదవ్, యాడికి సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ మాట్లాడుతూ,యాడికి మండల కేంద్రానికి చెందిన రైతులు బయన్న, రమేష్ తమకున్న మూడు ఎకరాల భూమిలో నిమ్మ చెట్లను నాటారు. మంగళవారం రాత్రి వీచిన అకాల వర్షానికి సుమారు 35 చెట్లు నేలకొరిగాయి. సుమారు రైతుకు రెండు లక్షల రూపాయల వరకు నష్టం వాటిల్లినట్లు తెలిపారు, పంట చేతికొచ్చే సమయంలో చెట్లు నేలకొరగడంతో తీవ్రంగా నష్టపోయినట్లు రైతులు బయన్న, రమేష్ తెలుపుతూ ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరారు. అదేవిధంగా కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వంలో దైవాలమడుగు, చందన గ్రామాల మధ్యలో ఆరు టిఎంసిల సాగు నీరు, తాగునీరు ప్రాజెక్టు ఏర్పాటుకు అంచనా వేశారున్నారు. అ ప్రాజెక్టు ఏర్పాటు అయితే యాడికి మండలంలో సాగునీరు సమస్య లేకుండా ఉంటుందని, ఆ ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం ముందుకు రావాలని మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ కోరారు. ఈ అకాల వర్షాల వలన పంటలు నష్టపోయిన రైతులను జాతీయ విపత్తుగా భావించి ఆదుకోవాలని సిపిఐ పార్టీ, రైతు సంఘం ద్వారా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు ఆదినారాయణ యాదవ్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డెరాముడు, పట్టణ కార్యదర్శి చిన్న కుల్లాయిరెడ్డి, పట్టణ సహాయ కార్యదర్శి వెంకటస్వామి, సిపిఐ నాయకులు బీసీ రామప్ప తదితరులు పాల్గొన్నారు



## రాయలచెరువు చందన రోడ్డును ప్రారంభించిన జెసి ప్రభాకర్ రెడ్డి



యాడికి, మే 13 (అనంత ప్రభ )

యాడికి మండలములోని రాయలచెరువు నుండి చందన వరకు నూతనంగా నిర్మించిన తారు రోడ్డును తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జేసీ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన చందన, రాయల చెరువు రోడ్డును టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే వేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించినట్లు తెలిపారు. గ్రామస్తుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రైతులు ట్రాన్స్ ఫార్మర్ల సమస్య ఉందని తెలుపగా వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరింపజేశారు. అనంతరం లక్షుంపల్లిలో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, చందన సర్పంచ్ రామాంజనేయులు, పరిమి చరణ్, గంగిరెడ్డి రవికుమార్ రెడ్డి, చలమారెడ్డి, నాగముని రెడ్డి, సూర్యనారాయణరెడ్డి, మెకానిక్ బాబు, పరిమి శ్రీహరి, నరసింహచౌదరి, కోడూరు నీలకంఠరెడ్డి తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## రాయితీతో పశువుల దాణ పంపిణీ




యాడికి, మే 13 (అనంత ప్రభ )

యాడికి మండల కేంద్రంలోని రైతు సేవ కేంద్రంలో టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, వ్యవసాయ అధికారులు, రైతులకు పశువుల దాణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఏడి కబీర్ భాష మాట్లాడుతూ 50 శాతం రాయితీపై రైతులకు పశువుల దాణ అందజేస్తున్నామని తెలిపారు. యాడికి మార్కెట్ వీధిలో గల రైతు సేవ కేంద్రంలో పశువుల దాణ అందుబాటులో ఉన్నదని దరఖాస్తు చేసుకున్న రైతులందరూ తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాడికి టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, ఐ టీడీపీ అధ్యక్షులు నరసింహచౌదరి, వెటర్నరీ డాక్టర్ విజయలక్ష్మి, సుబ్బారెడ్డి, కోడూరు నీలకంఠారెడ్డి, రాగుల రాఘవరెడ్డి, తదితర నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## శ్రద్ధాంజలి కీ.శే. ముష్టూరు వేదవతి




అనంతపురం, మే 13 (అనంత ప్రభ)

అనంతపురం కూటమి యమ్.పిఅంబికా లక్ష్మి నారాయణ సోదరి వేదవతి గారిశ్రదంజలి జరుగును.పత్రిక ముకంగా తెలుపుతూ గుంతకల్లు నందు తేది : 08-05-2025 గురువారం రోజున శ్రీమతి ముష్టూరు వేదవతి గారు స్వర్గస్తులైనారని తెలుపుటకు చింతిస్తున్నాము. బుధవారం 14/05/2025 తేదీన అంతిమ సంస్కరణలు నిర్వహించబడును.బందువులు శ్రేయోభిలాషులు పాలుగోనాలని పత్రిక ముకంగా తెలపడం జరిగింది. ఉదయం 9 గంటల నుండి గుంతకల్లు లోని స్వగృహం వద్ద బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషుల సందర్శనార్థం పార్థీవ దేహాన్ని ఉంచి మధ్యాహ్నం 1 గంటలకు స్వగృహం నుండి అంతిమ యాత్ర ప్రారంభమై నెలగొండ ఫామ్ హౌస్ లో దహన సంస్కారాలు జరుగుతాయి అని తెలియజేయడమైనది. ముష్టూరు భాస్కర్, ముష్టూరు అభిషేక్, గురుగోకుల సాయి మరియు కుటుంబ సభ్యులు

## 26 నుంచి అగ్నివీర్ మురళీనాయక స్మారక క్రికెట్ టోర్నీ



అనంతపురం, మే 13 (అనంత ప్రభ)

అనంతపురం: ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా అమరుడైన అగ్నివీర్ మురళీనాయక్ స్మారకార్థం ఈ నెల 26 నుంచి అనంతపురంలోని ఆర్ట్స్ కళాశాల మైదానం వేదికగా ఉమ్మడి జిల్లా స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నీ నిర్వహించనున్నట్లు నిర్వాహకుడు, అనంతపురం నగర డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. సోమవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను ఆయన వెల్లడించారు. ఆసక్తి ఉన్న క్రీడా జట్లు ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 80085 50464, 79893 69100, 73969 27271, 98855 31051, 94407 58953లో సంప్రదించాలని కోరారు.

## మలేరియా వ్యాధి నిర్ధారణ ర్యాలీని నిర్వహించిన రాకెట్ల పీహెచ్సీ డాక్టర్ పావని



ఉరవకొండ, మే 13 (అనంత ప్రభ)

ఉరవకొండ మండలంలోని చిన్న ముస్టూరు గ్రామంలో రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారిని డి . పావని ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది తో కలసి టీములుగా విభజింపబడి ఒక్కొక్క టీం లో నలుగురు సభ్యులు చొప్పున మలేరియా వ్యాధి నిర్ధారణ కొరకు ఇంటింటికి సిబ్బంది చేత సర్వే నిర్వహించి సీజనల్లో ప్రబలుతున్న వ్యాధుల పై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మలేరియా పై ప్రజలు ముందు జాగ్రత్తగా తీసుకోవాలని దోమల ద్వారా వచ్చే వ్యాధులు నివారణ చర్యలు గురించి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రమణ స్వామి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అవగాహన ర్యాలీ నిర్వహించారు. వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించి ప్రజలు వ్యాధుల బారిన పడకుండా చూసుకోవాల్సిన ఆవశ్యకత గురించి ఉరవకొండ మలేరియా సబ్ యూనిట్ అధికారి బత్తుల కోదండరామిరెడ్డి ప్రజలకు వివరించారు. అలాగే 10 సంవత్సరాల పైబడిన వారికి దాదాపు 305 కి రక్తపు నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు జి.శేఖర్, ఏఎన్ఎంలు ఎం పద్మావతి, ఎం .చాముండేశ్వరి, ఆర్. కోమలాదేవి, కే.అనుష, వి. హేమలత,ఎన్. లలిత, హెల్త్ అసిస్టెంట్ పి.రాఘవేంద్ర, ఎన్ వెంకటేశ్వర్లు,జి. ముకుందా, ఆశ ,ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ రెడ్డి తాగునీటి పథకం కార్మికులతో, ఉన్నత అధికారుల చర్చలు విఫలం

- శ్రీరామ్ రెడ్డి పథకంలో జీతాలు అందక
- 38 రోజులపాటు సమ్మె బాట పట్టిన కార్మికులు
- పలు గ్రామాల్లో త్రాగునీటితో ఇబ్బంది పడుతున్న ప్రజలు
- కార్మికులకు ఆరు నెలల బకాయిలను, జీతాలు, 40 నెల ఈపీఎఫ్ చెల్లించండి
- కార్మికులతో ఉన్నత అధికారులు చర్చలు విఫలం
- కార్మికుల సమ్మె యధావిధిగా కొనసాగుతుంది.



కూడేరు, మే 13 (అనంత ప్రభ)

కూడేరు మండలం మండల పరిధిలోని కొర్రకోడు పీఏబీఆర్ డ్యామ్ నందు శ్రీరామ్ రెడ్డి త్రాగునీటి పథకంలో పనిచేసే కార్మికులకు గత బకాయిలు,జీతాలు అందక 38 రోజులపాటు కార్మికులు సమ్మె బాటి పట్టిన విషయం అందరికీ తెలిసింది. దాంతో పలు గ్రామాలలో తాగునీరు ఆగిపోవడంతో సమస్య కాస్త ఉన్నతాధికార దృష్టికి వెళ్లడంతో సమ్మె విరమించుకోవాలని ఉన్నతాధికారులు చెప్పడంతో కార్మికులు సమ్మెను విరమించకపోవడంతో మంగళవారం రోజున పీఏబీఆర్ డ్యాం ముందు కార్మికులతో జిల్లాస్థాయి ఉన్నత అధికారుల చర్చలు జరిపారు.సమ్మె విరమణ తదితర అంశాలపై ఆర్డిఓ కేశవ నాయుడు ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీ మరియు ఈఈ , కూడేరు ఇన్చార్జి ఎమ్మార్వో మహబూబ్ బాషా, కొర్రకోడు విఆర్ఓ లక్ష్మన్న మరియు రెవెన్యూ సిబ్బంది. పోలీసుల సమక్షంలో చర్చలు కొనసాగించారు. కార్మికులు సమ్మె బాట పడడానికి గల కారణలను ఉన్నతాధికారులతో క్షుణ్ణంగా వారు విశదీకరించారు. కార్మికుల యొక్క డిమాండ్లను ఉన్నత అధికారులు తెలియజేశారు. ఆరు నెలలు బకాయి జీతాలు 30,40 నెలలు ఈపీఎఫ్ చెల్లించేంత వరకు సమ్మె కొనసాగుతుందని కార్మికులు వివరించగా అందుకు అధికారులు శనివారం 17-5-2025 మూడు నెలల జీతాలు చెల్లిస్తామని 30-5-2025 పిఎఫ్ చెల్లిస్తామని చెప్పడం జరిగింది. దాంతో కార్మికులకు ఉన్నతాధికారులు ఇచ్చిన హామీలను ఉత్తుత్తవే కార్మికులు నిరాకరించడంతో గతంలో కూడా ఇలాగే మూడుసార్లు హామీలు చెప్పి కార్మికులను మోసం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం రోజున అధికారులు కార్మికులతో జరిపిన చర్చలు విఫలం కావడంతో సమ్మె ఇలానే కొనసాగుతుంది కార్మికులు తేల్చి చెప్పారు. ఈ చర్చల్లో 200 మంది కార్మికులు యూనియన్ అధ్యక్షులు ఓబుల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర కుమార్, సిఐటియు జిల్లా యూనియన్ ప్రెసిడెంట్ స్వామి, యూనియన్ కార్యదర్శి రాము, ట్రెజరర్ వన్నూరు స్వామి, మాజీ లీడర్స్ నాగరాజు, కొండారెడ్డి, ఎస్.రామాంజి , వన్నూరు స్వామి,ఆఫీస్ బేరర్ తదితరులు పాల్గొన్నారు

## అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపాలి

గార్లదిన్నె, మే 13 (అనంత ప్రభ)

సోమవారం గార్లదిన్నె మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో ప్రజల నుంచి కలెక్టర్ వినోద్‌కుమార్‌తో పాటు జేసీ శివ్ నారాయణ్ శర్మ, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి, డీఆర్ఓ మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రామ్మోహన్, తిప్పేనాయక్, మల్లికార్జున, ఆర్డీఓ కేశవనాయుడు, జిల్లా వ్యవసాయాధికారి ఉమామహేశ్వరమ్మ అర్జీలు స్వీకరించారు. వివిధ సమస్యలపై ప్రజల నుంచి 360 వినతులు అందాయి. అర్జీలు స్వీకరించిన అనంతరం అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. పదే పదే వస్తున్న అర్జీలను పరిష్కరించే బాధ్యతను జేసీకి అప్పజెబుతామని, ఇందులో అధికారుల తప్పు ఉన్నట్లు తేలితే చర్యలు తప్పవన్నారు. గ్రామ, క్షేత్ర స్థాయి అధికారులపై ప్రత్యేక దృష్టి సారించి, ఎలాంటి పొరపాట్లు జరిగినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం అమర జవాన్ 'అగ్నివీర్ మురళీ నాయక్'కు ఘన నివాళు లర్పించారు.

## వడదెబ్బతో మహిళా మృతి



ఆత్మకూరు, మే 13 (అనంత ప్రభ )

ఆత్మకూరు మండల ఆత్మకూరు గ్రామానికి చెందిన ఉరుముల రామాంజనమ్మ వయస్సు (59 ) తనకు ఉన్నటువంటి పశువులను మేపడం కోసం ఉదయం 10.30 గంటలకు పొలం కి వెళ్ళింది. మే నెల లో ఎండలు ఎక్కువ ఉండడం తో ఎండ, వేడిమి కి తట్టుకోలేక వడదెబ్బకు గురై సోమవారం రోజు నాలుగు గంటలకు మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు

## సనపలో సిపిఐ ఆధ్వర్యంలో శాఖ మహాసభ



ఆత్మకూరు, మే 13 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండలం సనప గ్రామం నందు ఘనంగా సిపిఐ శాఖా మహాసభ నిర్వహించారు. హంద్రీనీవా తదితర అంశాలపై ప్రస్తావించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చిరుతల మల్లికార్జున,శాఖ మహాసభకు అధ్యక్షత నీలపాల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించడం ఆలయ కమిటీ



ఆత్మకూరు, మే 13 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండలం పంపనూరు గ్రామం నందు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కి మంగళవారం రోజున ప్రత్యేక అభిషేకం నిర్వహించారు.స్వామి వారికి పాలాభిషేకం పంచామృత అభిషేకం అలంకరణ,ఆకుపూజ ,అర్చన, పల్లకి సేవ,మహానైవేద్యం , మహామంగళహారతి నిర్వహించడమైనది భక్తులు స్వామివారి అభిషేకం నందు పాల్గొనడమైనది

## నేర పరిశోధనలో శాస్త్రీయ ఆధారాలు సేకరించాలి : ఎస్పీ




అనంతపురం, మే 13 (అనంత ప్రభ)

నేరస్తులకు పక్కాగా శిక్షలు పడాలంటే నేర పరిశోధనలో శాస్త్రీయ ఆధారాలు సేకరించాలని సిబ్బందికి ఎస్పీ పి.జగదీష్ సూచించారు. 'ఫోరెన్సిక్ సైన్స్ ఎవిడెన్స్ మేనేజ్‌మెంట్"పై పోలీసు అధికారులకు సోమవారం సోమవారం వర్క్‌షాప్ నిర్వహించారు. నేర స్థలంలో ఆధారాల సేకరణ, వాటి ప్యాకేజింగ్, భద్రతా ప్రమాణాలు, సిరాలజీ, డీఎన్ఏ, టాక్సికాలజీ, సైబర్ ఫోరెన్సిక్స్ వంటి విభాగాల్లో నిపుణులు సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడారు. దర్యాప్తును తప్పుదోవ పట్టించేందుకు నేరస్తులు కొత్త పద్ధతులను అనుసరిస్తున్నారని, అలాంటి వారిని సమర్థవంతంగా పట్టుకుని చట్టం ద్వారా శిక్షలు వేయించాలంటే ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. వివిధ అంశాలపై అనంతపురం ఆర్ఎఫ్ఎస్ఎల్ అసిస్టెంట్ డైరెక్టర్ రాజా రంగనాథరెడ్డి, ఫోరెన్సిక్ సైంటిఫిక్ ఆఫీసర్ సుధారాణి, సైంటిఫిక్ అసిస్టెంట్లు మురళి, వెంకటేశ్వరరావు తదితరులు అవగాహన కల్పించారు.

## యమలోకానికి మార్గం సోమలాపురం గవర్నమెంట్ హైస్కూల్ చిందనూరు నాగరాజు బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాయలసీమ ఇన్చార్

రాయదుర్గం, మే 13 (అనంత ప్రభ)

రాయదుర్గం నియోజకవర్గం డి.హిరేహాళ్ మండలంలోని సోమలాపురం గ్రామ రైల్వే స్టేషన్ దగ్గర ఇనుప ఖనిజం లోడింగ్ అన్లోడింగ్ కార్యకలాపాలు భారీగా జరుగుతున్నాయి.

రైల్వే వ్యాగన్ నుంచి వందలాదిమంది లేబర్లు పారలతో కిందికి లాగడం వలన మరియు ఆ ప్రాంతంలో ఇనుప ఖనిజాన్ని తరలించడానికి వచ్చిపోతున్న వందలాది లారీల వలన ఆ ప్రాంతమంతా విపరీతమైన దుమ్ము ధూళితో నిండిపోయి తీవ్రమైన వాయు కాలుష్యము ఏర్పడి ప్రజల ఆరోగ్యంపైన తీవ్రమైన దుష్పరిణామాలకు దారితీస్తూ ఉంది. కళ్ళకి కనబడలేనంత చిన్న చిన్న ధూళి రేణువులు తాగుతున్న నీరు మరియు తింటున్న ఆహారంలో కూడా చేరి ఆహారాన్ని మరియు నీటిని విషతుల్యం చేస్తున్నాయి. అక్కడికి దగ్గరలో ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్లో వందలాదిగా విద్యార్థులు ఇనుప ఖనిజం ద్వారా వచ్చే ధూళిని పీల్చుకుంటున్నారు విషతుల్యమైన దుమ్ము వల్ల బాలబాలికల బంగారు భవిష్యత్తు సర్వనాశనం అవుతుంది.

ఇంతవరకు జరిగిన పరిశోధనల తేలిన ప్రకారం ఇనుప ఖనిజం నుంచి వచ్చే దుమ్ము గాలిలో కలిసి దాన్ని పీల్చుకోవడం వల్ల వివిధ ఆరోగ్య సమస్యలు ఏర్పడుతున్నాయి.ముఖ్యంగా పిల్లలలో రక్తహీనత,ఊపిరితిత్తుల సమస్యలు మరియు శ్వాసకోశ సమస్యలు ఏర్పడి ఊపిరితిత్తుల పనితీరును దెబ్బతీస్తున్నాయి, ఇనుప ఖనిజం ధూళిని పీల్చడం వల్ల దగ్గు, ఊపిరి ఆడకపోవడం, మరియు న్యుమోకోనియోసిస్ అనే వ్యాది వచ్చి ఛాతీ ఎక్స్‌రేలో తీవ్రమైన మార్పులు సంభవిస్తాయి.ఇనుప ఖనిజం ధూళిలో ఉండే సిలికా వల్ల సిలికోసిస్ అనే క్యాన్సర్ వచ్చి ప్రాణాలకు ముప్పు వస్తుంది.పిల్లలు ఈ ధూళిని పీల్చడం వలన వారి ఎదుగుదల కుంటుపడే అవకాశం ఉంటుంది. వారు మానసిక వికలాంగులుగా మారే అవకాశం ఉంటుంది అంటే వారిలో బుద్ధి మాంద్యం వచ్చే అవకాశాలు చాలా వరకు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు.ఇనుప ఖనిజం ధూళిలో ఉండే ఫెర్రస్ ఆక్సైడ్ వల్ల శ్వాసకోశ సమస్య, మెటల్ ఫ్యూమ్ ఫీవర్ వచ్చి




దానివల్ల రుచి లేకపోవడం మరియు చలి జ్వరం లాంటి అనారోగ్యం ఏర్పడి ఊపిరితిత్తులు పాడై పోయే అవకాశం ఉంటుంది. ఇనుప ఖనిజం ధూళిలో ఉండే ఫెర్రస్ ఆక్సైడ్ వల్ల కంటి మరియు చర్మం రంగు మారే అవకాశం కూడా ఉంటుంది. అప్పుడప్పుడు నోట్లో వేలు పెట్టుకునే అలవాటున్న పిల్లలకు శరీరంలోకి మరింతగా దుమ్ము చేరి తీవ్ర అనారోగ్యం రావచ్చు. ఇనుప ఖనిజం నుంచి వచ్చే దుమ్ము పెద్దవారికన్నా పిల్లల ఆరోగ్యం పైన, వారి భవిష్యత్తుపైన పెద్దగా దెబ్బతీసే అవకాశం ఉంటుంది.పెద్దవారు మరియు మగ పిల్లల కన్నా ఆడపిల్లలకు అత్యంత ప్రమాదకరం. అమ్మాయిలు ఇనుప ఖనిజం ధూళిని పీల్చుకోవడం వల్ల వారి శారీరక అభివృద్ధి కుంటుపడడం, రక్తహీనత, బుద్ధి మాంద్యం రావడం, నెలసరి సమస్యలు మరియు గర్భకోశ వ్యాధులు వచ్చి భవిష్యత్తులో వారికి సంతానం కావడానికి అడ్డంకులు ఏర్పడి పిల్లలు పుట్టకుండా ఉండే అవకాశాలు ఉంటాయని అధ్యయనాల ద్వారా తేలింది. మెటల్ ఫ్యూమ్ ఫీవర్ వచ్చి దాని కారణంగా వచ్చే ఎపిజెనెటిక్ ఎఫెక్ట్స్ కారణంగా ముందు తరాలపై కూడా దాని ప్రభావం ఉంటుందని పలు అధ్యయనాలలో తేలింది. అమ్మాయిల శరీరంలో వారి జీవిత కాలం పునరుత్పత్తికి సరిపడా అండాలు వారి అండాశయంలో కలిగి ఉంటాయట, వారిని చిన్న వయసులోనే ఇలాంటి ధూళి కాలుష్యానికి గురిచేయడం వల్ల భవిష్యత్తులో వారు జన్మనిచ్చే పిల్లలు మరియు మనుమలు, ఆ తరువాత తరాల ఆరోగ్యం పై కూడా అపాయకరమైన చెడు ప్రభావం వుంటుందని నిపుణులు తేల్చి చెప్తున్నారు.

ఇలాంటి భయంకరమైన విషపు వలయంలో ఉన్నటువంటి సోమలాపురం ప్రభుత్వ హైస్కూల్లో పిల్లలని చదివించే తల్లిదండ్రులు చేతులారా తమ పిల్లల భవిష్యత్తును సర్వనాశనం చేసినట్లు అవుతుంది.అక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఈ విషయాలన్నీ తెలుసు ఎందుకంటే మొత్తం సమాచారం ఇప్పుడు ఆన్లైన్లో అందుబాటులోనే ఉంది అయినప్పటికీ పిల్లల ఆరోగ్యాలు పాడవుతాయని తెలిసి కూడా దీనిపై నోరు మెదపకుండా ఎందుకు ఉన్నారు, ఎలాగూ వారి పిల్లలు ఎవ్వరూ అక్కడ చదువరు కాబట్టి వారి పిల్లలందరూ కూడా పట్టణాలలో నగరాలలో ప్రైవేటు పాఠశాలలో చదువుతున్నారు కాబట్టి, తమ పిల్లలు సురక్షితంగా ఉన్నారు కదా అంతే చాలు అంటూ, ఇక్కడ చదువుతున్న బీదవారి పిల్లలు ఏమైపోయినా మాకేంటి అని పట్టించుకోకుండా ఉన్నారా అని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

ఇప్పటికైనా పిల్లల బంగారు భవిష్యత్తు కోసం, ప్రత్యేకంగా ఆడపిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆలోచించకపోతే ఎలా. పిల్లలకు సరైన ఆరోగ్యం లేకపోతే సరైన భవిష్యత్తు ఎలా ఉంటుంది. పిల్లలకు లక్షల రూపాయల డబ్బుల కన్నా, ఆస్తుల కన్నా సరైన ఆరోగ్యం చాలా ముఖ్యం. అన్నీ తెలిసి కూడా సోమలాపురం హైస్కూల్లో పిల్లలని చదివించడం అంటే వారి ఆరోగ్యాలను పాడుచేసి దానిద్వారా జీవితాలను నాశనం చేయడమే అవుతుంది. సోమలాపురం రైల్వేస్టేషన్లో ఇనుప ఖనిజం రవాణా అయినా ఆపాలి లేకపోతే సోమలాపురం జిల్లా పరిషత్ హై స్కూలును అక్కడి నుంచి దూరంగా వేరే చోటుకు అయినా మార్చాలి. ఈ రెండూ చేయడానికి వీలు కాకపోతే కనీసం తల్లిదండ్రులు వారి పిల్లలను సోమలాపురం హై స్కూల్ ని వదిలేసి వేరే స్కూళ్ళల్లో చేర్పించి అయినా వారిని కాపాడుకోవాలి, అంతకన్నా వేరే మార్గం లేదు. కన్న పిల్లలపైన నిజమైన ప్రేమ ఉండే ప్రతి తల్లిదండ్రులూ ఈ విషయాలను సీరియస్ గా తీసుకోవాల్సిన అవసరం ఉంది. దీనిపై అధికారులు ప్రజా ప్రతినిధులు వెంటనే చర్యలు తీసుకోవాలి లేని ఎడల బహుజన సమాజ్ పార్టీ ఉద్యమ రూపంలో సమాధానం చెబుతుందని తెలియజేస్తున్నాం










## కళ్లు ఆరోగ్యంగా ఉండాలంటే.. ఈ పోషకాలు చాలా ముఖ్యం..!



కళ్లు ఆరోగ్యంగా ఉంటేనే మనం ప్రపంచాన్ని చూడగలుగుతాం. అందుకు కళ్లను రక్షించుకోవడానికి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని నిపుణులు అంటున్నారు. కళ్లు ఆరోగ్యంగా ఉండటానికి, విటమిన్ ఏ మాత్రం సరిపోతుందని చాలా మంది అనుకుంటారు. కానీ కళ్లు హెల్తీగా ఉండటానికి మరికొన్ని మిటమిన్లు కూడా అవసరం. ఆ విటమిన్లు ఏమిటో ఈ స్టోరీలో చూద్దాం.

విటమిన్ ఏ..

విటమిన్ ఏ కంటిచూపునకు తోడ్పడుతుంది. విటమిన్ ఏ రెటీనాలో వర్ణద్రవ్యాల్ని ఏర్పరచడానికి సహాయపడుతుంది. మొక్కల్లో విటమిన్ ఎ బీటా కెరోటిన్ రూపంలో ఉంటుంది. ఆకుకూరల్ని ఆహారంగా తీసుకున్నప్పుడు బీటా కెరోటిన్ శరీరంలోని పేగుల్లో విటమిన్ %ూ%గా మార-ుతుంది. రోజువారీ తీసుకునే ఆహారంలో విటమిన్ %ూ% 750 మి.గ్రాముల పరిమాణంలా ఉండాలి. బొప్పాయి, క్యారెట్, ఆకుకూరలు, గుడ్లు, చేపనూనె, పాలు, పసుపు పచ్చని ఫలాలు (గుమ్మడి పండు, జామ పండు), వెన్న, టమాటాలో విటమిన్ ఏ పుష్కలంగా ఉంటుంది. ఇవి మీ డైట్‌లో చేర్చుకుంటే.. మీ కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి.

విటమిన్ ఇ..

విటమిన్ ఇ ఆల్ఫా టోకోఫెరోల్ మాలిక్యులర్ స్ట్రెక్చర్‌లో ఉంటుంది. విటమిన్ ఇ శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఇది ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతుంది, కళ్ల ప్రొటీన్ నిర్మాణాన్ని రక్షించడానికి సహాయపడుతుంది. విటమిన్ ఇ పొందడానికి బాదం, పొద్దుతిరుగుడు, వేరుశనగలు, సోయాబీన్స్ మీ డైట్‌లో ఎక్కువగా తీసుకోండి.

విటమిన్ సీ..

కంటి ఆరోగ్యంలో విటమిన్ సి ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. విటమిన్ సీ.. కళ్లను యు వి కిరణాల నుంచి రక్షిస్తుంది. విటమిన్ సి శరీరంలోని ఆక్సీకరణ నష్టాన్ని తగ్గిస్తుంది. ఈ ఆక్సీకరణ ఒత్తిడి కారణంగా.. వయస్సు పెరిగే కొద్దీ, కంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. మీ కళ్లను రక్షించుకోవడానికి సిట్రస్ కమల, బ్రోకలీ, బ్లాక్ బెర్రీలు, ద్రాక్షపండు, జామపండు, యాపిల్ వంటి పండ్లు తీసుకోండి.

## పాదాలు నల్లగా మారాయా..? ఈ టిప్స్ ఫాలో అయితే తెల్లగా నిగనిగ మెరుస్తాయి..!

అమ్మాయిలు ముఖం, చేతులు, మెడ సౌందర్యం కోసం తీసుకునేంత కేర్ పాదల విషయంలో తీసుకోరు. అందుకే చాలామంది పాదాలు నల్లగా, నిర్జీవంగా మారతాయి. అసలే వేసవికాలం.. ఎండకు డైరెక్ట్‌గా ఎక్స్‌ఫోజ్ అయ్యే భాగాలలో.. పాదాలు కూడా ఒకటి. సమ్మర్‌లో ఇంకా ఎక్కువగా టాన్ పేరుకుపోయి.. నల్లగా మారతాయి. పాదాల టాన్ తొలగి ప్రకాశవంతంగా మెరవాలంటే.. కొన్ని న్యాచురల్ టిప్స్ సహాయపడతాయి.



శనగపిండి, పెరుగు..
పెరుగులో ఉండే లాక్టిక్ యాసిడ్ సున్నితమైన ఎక్స్‌ఫోలియేటర్‌గా పనిచేస్తుంది. దీనిలో ట్యాన్‌ను తొలగించే గుణాలు కూడా ఉన్నాయి. శెనగపిండిలోని పోషకాలు చర్మంపై పేరుకున్న డెడ్ సెల్స్, వ్యర్థాలను తొలగిస్తాయి. మీరు టాన్ ప్యాక్ తయారు చేసుకోవడానికి 1 టేబుల్ స్పూన్ శనగపిండి, 3 టేబుల్ స్పూన్ల పెరుగు తీసుకుని పేస్ట్‌లా తయారు చేయండి. మీ పాదాలపై ఈ ప్యాక్ అప్లై చేసి.. 30 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత మీ చేతితో సున్నితంగా స్క్రబ్ చేసి గోరువెచ్చని నీళ్లతో శుభ్రం చేయండి. ఆ తర్వతా మాయిశ్చరైజర్ అప్లై చేయండి. ఇలా వారానికి రెండు సార్లు ఇలా చేస్తే.. కాళ్లపై టాన్ తొలగి ప్రకాశవంతంగా మారతాయి.
బంగాళదుంప, నిమ్మరసం..

బ్లాక్‌హెడ్స్, నల్లటి మచ్చలకు చికిత్స చేయడంలో బంగాళదుంప ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. బంగాళదుంపలో కాటెకోలేస్ అనే ఎంజైమ్ ఉంటుంది ఇది నల్లమచ్చలను దూరం చేస్తుంది. ఇది నల్లగా మారిన పాదాలకు చక్కని ఛాయను అందిస్తుంది. నిమ్మరసంలో విటమిన్ సి అధికంగా ఉంటుంది.. నిస్తేజంగా, నల్లగా మారిన పాదాల డెడ్ స్కిన్ సెల్స్‌ను తొలగించడానికి న్యాచురల్ అస్ట్రింజెంట్‌గా పనిచేస్తుంది. ఒక బంగాళాదుంప పేస్ట్, 1 నిమ్మకాయ రసాన్ని మిక్స్ చేస్తి పేస్ట్ చేయండి. దీన్ని పాదాలకు అప్లై చేసి.. 20- 30 నిమిషాలు ఆరనిచ్చి, చల్లటి నీటితో శుభ్రం చేసుకోండి. ఇలా వారం పాటు చేస్తే.. పాదలపై టాన్ తొలగి.. కాంతివంతంగా మారతాయి.

కాఫీ, కొబ్బరి నూనె..
కాఫీ పొడి చర్మానికి మంచి స్క్రబ్‌గా పనిచేస్తుంది. ఇది చర్మంపై పేరుకున్న డెడ్ సెల్స్‌ను తొలగిస్తుంది. కాఫీలో యాంటీ ఆక్సిడెంట్లు మెండుగా ఉంటాయి. ఇవి చర్మాన్ని కాంతివంతం చేస్తాయి. కొబ్బరి నూనె చర్మాన్ని తేమనందించి, మెరుపు ఇస్తుంది. రెండు టేబుల్ స్పూన్ల కాఫీ పొడిలో, రెండు టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనె వేసి పేస్ట్‌లా చేయండి. ఈ మిక్స్‌ను పాదాలకు అప్లై చేసి 10 నుంచి 15 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత చేతివేళ్లతో సున్నితంగా స్క్రబ్ చేయండి. ఆ తర్వాత గోరువెచ్చని నీళ్లతో శుభ్రం చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే పాదాలపై పేరుకున్న టాన్ సులభంగా

చక్కెర, నిమ్మరసం..
నిమ్మరసంలోని సిట్రిక్ యాసిడ్‌కు యాంటీ ఫంగల్, యాంటీ బాక్టీరియల్ గుణాలు మెండుగా ఉంటాయి. ఈ గుణాలు చర్మాన్ని కాంతివంతంగా మారుస్తాయి. చక్కెర ఎక్స్‌ఫోలియేటర్‌గా పనిచేస్తుంది. మూడు టేబుల్ స్పూన్ల చక్కెరలో, 1 స్పూన్ నిమ్మరసం వేసి మిక్స్ చేయండి. దీన్ని పాదాలకు అప్లై చేయండి. దీన్ని సుమారు 5 నుంచి 7 నిమిషాల పాటు వృత్తాకారంలో స్క్రబ్ చేయండి. ఆ తర్వాత 10 నిమిషాల పాటు ఆరనిచ్చి.. నీటితో శుభ్రం చేయండి. ఆ తర్వాత మాయిశ్చరైజర్ అప్లై చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. కాళ్లు ప్రకాశవంతంగా మెరుస్తాయి.

## ఈ కూరగాయలు తింటే గ్యాస్ సమస్యలు వస్తాయి..



కడుపు ఉబ్బరం.. ఇది చాలా మందిని వేధించే సమస్య. ఆహారం తిన్న తర్వాత ఈ సమస్య వస్తుంటుంది. ఇది చాలా ఇబ్బందిగా ఉంటుంది. ఎంతలా అంటే ఊపిరి పీల్చుకోవడం కూడా కష్టంగా ఉంటుంది. ఛాతీపై బరువుగా ఉంటుంది. ముఖ్యంగా కొన్ని ఫుడ్స్ తీసుకున్న తర్వాత కడుపులో గ్యాస్ ఫామ్ అవుతుంది. అవేంటో తెలుసుకోవాలి. ఈ సమస్యని పోగొట్టేందుకు మెడిసిన్ అవసరం.

న్యూట్రిషనిస్టుల ప్రకారం..
న్యూట్రిషనిస్ట్ లవనీత్ బాత్రా ప్రకారం, ఉల్లిపాయ, వెల్లుల్లి, క్యాబేజీ తింటే వెంటనే గ్యాస్ వస్తుంది. జీర్ణశక్తి బలహీనంగా ఉన్నవారికి ఈ సమస్య ఎక్కువగా ఉంటుంది. గ్యాస్ సమస్య నుండి బయటపడేందుకు ఓ రెసిపీ ఉంది. కానీ, ఏయే ఫుడ్స్ గ్యాస్‌ని ఉత్పత్తి చేస్తాయని తెలుసుకోవడం చాలా ముఖ్యం.

న్యూట్రిషనిస్టుల చెబుతున్నదేంటంటే..
ఉల్లిపాయ వెల్లుల్లి

ఉల్లిపాయ, వెల్లుల్లిలో ఎక్కువ మొత్తంలో ఫ్రక్టాన్లు ఉంటాయి. ఈ మూలకాల్లో కరిగే ఫైబర్స్ ఉంటాయి. ఇవి కడుపులో తీవ్రమైన వాయువుని సృష్టిస్తాయి.

బ్రకోలీ..
క్యాబేజి, బ్రోకలీ, కాలే వంటి కూరగాయల్లో రాఫినోస్ ఉంటుంది. దీనిని బాడీ తేలిగ్గా జీర్ణించుకోలేదు. ఈ కారణంగా ఉబ్బరం ఏర్పడుతుంది. కాబట్టి, వీటిని తినేటప్పుడు కొన్ని చిట్కాలు పాటించాలి.
బీన్స్..

పప్పుధాన్యాలు ఆరోగ్యానికి మంచిది. అయితే, బీన్స్‌లో హై ఫైబర్, ఒలిగోశాకరైడ్స్ ఉంటాయి. కాబట్టి, వీటిని తిన్నప్పుడు ఉబ్బరంగా ఉంటుంది. ఇందులో బాడీలో విచ్ఛిన్నం కానీ చక్కెర పదార్థాలు ఉంటాయి.

పచ్చికూరగాయలు..
చాలా మంది పచ్చి కూరగాయలతో సలాడ్ చేసుకుని తింటారు. వీటిని తినడం వల్ల జీర్ణ సమస్యలు ఎదురవుతాయి. అందుకే వీటిని తిన్నప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఏం తినాలి. ఏవి తినకూడదో తెలుసుకోవాలి.
కూల్ డ్రింక్స్
నిజానికీ చాలా మంది కడుపు ఉబ్బరంగా ఉన్నప్పుడు కూల్ డ్రింక్స్ తాగుతారు. దీని వల్ల గ్యాస్ తగ్గిపోతుందని అనుకుంటారు. కానీ, ఇందులో కార్బన్ డై ఆక్సైడ్ ఉంటుంది. ఇది కడుపులోకి ప్రవేశించినప్పుడు గ్యాస్ట్రిక్ నొప్పికి కారణమవుతుంది. రెగ్యులర్‌గా తీసుకుంటే ఉబ్బరం, త్రేన్పుల సమస్యలు ఎక్కువగా ఉంటాయి.

ఆయుర్వేద ట్రీట్‌మెంట్..
ఆహారం తీసుకున్నాక 30 నిమిషాల తర్వాత సెలెరీ, సోంపు, జీలకర్ర కషాయాలు తీసుకుండి. ఉదయాన్నే ఖాళీ కడుపుతో ధనియాల కషాయం తీసుకోవడం మంచిది.
ఉప్పుని తగ్గించండి.
నెమ్మదిగా, బాగా నమిలి తినండి
పుష్కలంగా నీరు తాగాలి.

## ఈ 5 పాటిస్తే బరువు తగ్గడం ఖాయం..

బరువు తగ్గాలనకుకోవడం ఈజీనే. కానీ, బరువ పెరగకుండా ఫుడ్ క్రేవింగ్స్‌ని కంట్రోల్ చేసుకోవడం కష్టం. దీనికోసం కొన్ని పాటించాలి. అవేంటి.. వాటిని వాడడం వల్ల కలిగే లాబాలు ఏంటి.. దీంతో బరువు తగ్గుతారా తెలుసుకోండి.

### బెస్ట్ ప్లాన్..

బరువు తగ్గడానికి ముందుగా ఏం తినాలి.. ఏం తినకూడదు. ఏ వర్కౌట్స్ చేయాలి. ఎలా చేయాలి. అనేది ఆలోచించాలి. ఆ విధంగానే బరువు తగ్గాలి. వీటిలో మీరు ఎంత బరువు తగ్గాలనుకుంటున్నారనేది నిర్ణయించుకోవాలి. ఆ విధంగానే దానికి కట్టుబడి ఉండాలి.

### హెల్దీ డైట్..

అదే విధంగా, మంచి హెల్దీ ఫుడ్ తీసుకోవాలి. కార్బోహైడ్రేట్స్ బదులు హెల్దీ ఫుడ్స్ తీసుకోవాలి. తృణధాన్యాలు తీసుకోవాలి. చికెన్ చేపలు, బీన్స్, శనగల వంటివి తీసుకోవాలి. దీని వల్ల త్వరగా బరువు తగ్గుతారు.

### ఇష్టమైన వర్కౌట్..

మీరు వర్కౌట్ కూడా ఎంచుకోవచ్చు. ఇవన్నీ ఎనర్జిటిక్‌గా ఉండాలి. మీకు వీలున్న టైమ్‌లో నచ్చిన ఎక్సర్‌సైజ్ చేయొచ్చు. అందులో డ్యాన్స్‌లు కూడా ఉండొచ్చు. ఏవైన సరే మీకిష్టమైన వర్కౌట్స్ చేయొచ్చు. ఇందులో మీరు ప్రయోగాలు కూడా చేయొచ్చు.

### మంచి పార్ట్‌నర్..

మీరు బరువు తగ్గాలనుకున్నప్పుడు మీ చుట్టూ ఉన్న పరిస్థితులు వాటికి బ్రేక్ చేస్తాయి. అందులో ఫ్రెండ్స్‌తో బయటికి వెళ్ళడం లాంటివి కూడా ఉన్నాయి. అలాంటి సమస్యలు రాకుండా ఉండాలంటే.. మీరు మీలానే బరువు తగ్గాలనుకునేవారితో ఉంటే బరువు తగ్గడం ఈజీ అవుతుంది.

### మంచి నిద్ర

హెల్దీగా బరువు తగ్గడానికి మంచి మార్గాలు కూడా ఉన్నాయి. ఇందుకోసం ఒత్తిడిని దూరం చేసి కంటి నిండా నిద్ర ఉండేలా చూసుకోండి. దీని వల్ల త్వరగా బరువు తగ్గుతారు.

గమనిక: ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.





# తండేల్ తర్వాత భారీగా పెరిగిన సాయిపల్లవి ఆస్తులు..

భారతీయ చిత్ర పరిశ్రమలో ఎందరో హీరోయిన్లు వచ్చారు, వెళ్లారు .. కానీ కొందరు మాత్రమే ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేశారు. ఇలాంటి వారిలో లేడీ పవర్‌స్టార్ సాయిపల్లవి కూడా ఒకరు. ఎక్స్‌పోజింగ్, గ్లామర్ షోకు దూరంగా నటనకు ప్రాధాన్యమున్న పాత్రల్లో నటిస్తూ దూసుకెళ్తున్నారు సాయిపల్లవి. ఆమె ఓ సినిమా చేసిందంటే ఖచ్చితంగా అందులో ఏదో ఒక విషయం ఉంటుందని ప్రేక్షకులు అనుకునే స్థాయికి సాయిపల్లవి చేరుకున్నారు. ఈరోజు సాయిపల్లవి పుట్టినరోజు.. ఈ సందర్భంగా ఆమె గురించి ఆసక్తికర విషయాలు మీకోసం?

9 మే 1992న తమిళనాడులోని కోటగిరిలో జన్మించారు సాయిపల్లవి. ఆమె పూర్తి పేరు సాయిపల్లవి సెంథామరై కణ్ణన్. స్వతహాగా డాక్టర్ కాబోయే యాక్టర్ అయ్యామని చాలా మంది నటీనటులు చెబుతుంటారు. కానీ డాక్టర్ చదివిన తర్వాత యాక్టర్ అయిన అతికొద్దిమంది నటీనటుల్లో సాయిపల్లవి కూడా ఒకరు. జార్జియాలోని టిబిసి స్టేట్ మెడికల్ యూనివర్సిటీలో ఎంబీబీఎస్ చదివారు పల్లవి. డ్యాన్స్ అంటే ఎంతో ఇష్టపడే సాయిపల్లవి తొలుత విజయ్ టీవీలో ఓ డ్యాన్స్ షోలో పార్టిసిపేట్ చేశారు. ఆ తర్వాత 2009లో ఈటీవీలో ప్రసారమైన పాపులర్ డ్యాన్స్ ఢీ అల్టిమేట్ డ్యాన్స్ షో పాల్గొన్నారు. అంతకుముందు కస్తూరి మాన్, ధామ్ ధూమ్ అనే సినిమాల్లో చిన్న పాత్రల్లో మెరిశారు.

ప్రేమమ్‌తో హీరోయిన్‌గా ఎంట్రీ 2015లో మలయాళంలో వచ్చిన ప్రేమమ్‌తో సాయిపల్లవి హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చారు. ఈ సినిమాకు స్వయంగా కొరియోగ్రాఫర్‌గానూ ఆమె వ్యవహరించారు. ఫిదా సినిమాలో భానుమతిగా తెలుగువారిని పలకరించిన సాయిపల్లవి నాటి నుంచి కుర్రాళ్లకు ఫేవరెట్ హీరోయిన్‌గా మారిపోయారు. ఆ వెంటనే మిడిల్ క్లాస్ అబ్బాయి, పడిపడి లేచే మనసు, లవ్ స్టోరీ, శ్యామ్ సింగరాయ్, విరాట పర్వం, తండేల్ సినిమాలలో నటించారు. గ్లామర్ షోకు, స్కిన్ షోకు దూరంగా ఉండే సాయిపల్లవి కోట్ల రూపాయల రెమ్యునరేషన్ ఇచ్చినా ఆ ప్రాజెక్ట్స్ చేయరు.

డ్యాన్సర్ టూ లేడీ పవర్‌స్టార్ సాయిపల్లవి వివాదాలకు దూరం.. తన పనేంటో తాను చూసుకుని వెళ్లిపోతుంది. ఒకప్పుడు డ్యాన్స్ షో మధ్యలోనే ఎలిమినేట్ అయి ఇప్పుడు లేడీ పవర్‌స్టార్‌గా ఎదిగిన సాయిపల్లవి జీవితం ఎందరికో ఆదర్శం. ఐశ్వర్యరాయ్, మాధురి దీక్షిత్ అంటే ఆమెకు ఎంతో ఇష్టం. నటి, డ్యాన్సర్ కావడం వెనుక తనకు వారిద్దరే ఆదర్శమని సాయిపల్లవి పలు సందర్భాల్లో తెలిపారు కూడా. అందరు హీరోయి-న్స్ మాదిరిగా వాణిజ్య ప్రకటనల్లో నటించి కోట్ల రూపాయలు సంపాదించాలని ఆమె అస్సలు అనుకోదు.

కోట్లు ఆఫర్ చేసినా నో బ్రాండ్ అండార్స్‌మెంట్స్ విషయంలోనూ ఆమె చాలా పక్కాగా ఉంటారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రకటనల్లో తాను నటించనని చాలా హుందాగా తెలిపారు సాయిపల్లవి. తండేల్‌తో ఈ ఏడాది ఘన విజయం అందుకున్న సాయిపల్లవి



రీసెంట్‌గా బాలీవుడ్‌లో అడుగుపెట్టారు. ఏక్‌దీన్‌తో పాటు ఏకంగా రణబీర్ కపూర్ సం-సన రామాయణ సినిమాలో సీత క్యారెక్టర్ దక్కించుకుంది. ఈ సినిమాలతో నార్త్ ఆడియన్స్‌ను కూడా ఆమె ఫిదా చేసే అవకాశం లేకపోలేదు. ఇండస్ట్రీలో అడుగుపెట్టి దాదాపు పదేళ్లు కావొస్తుండగా భారతదేశంలో అత్యధిక రెమ్యునరేషన్ తీసుకునే నటీమణుల్లో సాయిపల్లవి కూడా ఒకరు.

సినిమాకు రూ.8 కోట్ల రెమ్యునరేషన్ అమరన్ సినిమాకు రూ.5 కోట్ల రెమ్యునరేషన్ తీసుకున్న సాయిపల్లవి ఆ సినిమా తర్వాత నుంచి తన పారితోషికాన్ని రూ.8 నుంచి రూ.10 కోట్ల మధ్యలో ఫిక్స్ చేసినట్లు టాక్. రామాయణ కోసం ఆమె భారీ మొత్తం ఛార్జ్ చేస్తున్నట్లు ఫిలింనగర్‌లో గుసగుసలు వినిపిస్తున్నాయి. సాయిపల్లవి ఆస్తుల విలువ రూ.50 కోట్ల వరకు ఉంటుందని సోషల్ మీడియా టాక్. తన సహజ నటనతో కోట్లాది మంది అభిమానులను సొంతం చేసుకున్న సాయిపల్లవి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరుకుంటోంది ఫిల్మీబీట్.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేర-వైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పు-రస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యురిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు. పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస-న్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలే-సుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# కలియుగం 2064 మూవీ రివ్యూ అండ్ రేటింగ్

ప్రపంచ యుద్ధం తర్వాత సంపన్న వర్గం రెసిడెంట్స్ అనే ప్రాంతాన్ని నిర్మించుకొంటారు. ఇక ఆకలికి అలమటించే పేదవాళ్లంతా లిబరేటర్స్‌గా ఓ రకమైన బానిసలుగా బతుకుతుంటారు. ఈ పరిస్థితుల్లో లిబరేటర్స్‌కు చెందిన భూమి (శ్రద్ధా శ్రీనాథ్), మరో వ్యక్తి (కిషోర్) రెసిడెంట్స్ వర్గానికి చెందిన థామస్ (ఇనియన్ సుబ్రమణి) చేతిలో బందీలుగా మారిపోతారు

రెసిడెంట్స్ అనే వర్గాన్ని ఎందుకు క్రియేట్ చేశారు? అలాగే లిబరేటర్స్‌ను ఎందుకు బందీలుగా మార్చారు? భూమిని థామస్ బంధించింది ఎందుకు? పేద వాళ్లను బందీగా చేసిన థామస్ టార్గెట్ ఏమిటి? భూమి, కిషోర్ ఎలాంటి వివక్షను అనుభవించారు? అసలు రతి ఎవరు? 2064 సంవత్సరంలో జరిగే సంఘటనలకు కల్కికి ఉన్న సంబంధం ఏమిటి? కల్కి వచ్చి రెసిడెంట్స్‌ను శిక్షించాడా? లిబరేటర్స్‌కు ఎలాంటి స్వేచ్ఛను భూమి కల్పించింది? అనే ప్రశ్నలకు సమాధానమే కలియుగమ్ 2064 సినిమా కథ. ప్రపంచ యుద్ధం తర్వాత ఆహారం కరువై, నీటి ఎద్దటి ఏర్పడితే ఏం జరుగుతుందనే ఆసక్తికరమైన పాయింట్‌తో ఓ యాక్షన్, థ్రిల్లర్‌ను ప్రమోద్ సుందర్ ఆసక్తికరంగా తెరకెక్కించారు. ఇప్పటి వరకు ఏ సినిమాలోను టచ్ చేయని పాయింట్‌ను తీసుకొని ప్రేక్షకుడికి కొత్త అనుభూతిని పంచే ప్రయ-త్నం అందించాలనే తపన దర్శకుడిలో కనిపించింది. కానీ, కథ, కథనం, పాత్రల డిజైన్‌ను ఇంకా అర్ధవంతంగా చేసి ఉంటే.. డెఫినెట్‌గా ఫీల్ గుడ్ థ్రిల్లర్ అయి ఉండేదనిపిస్తుంది. బాగా బతుకాలనుకొనే వారు సాధారణ ప్రజలను బానిసలుగా చేసుకోవాలనుకొంటారనే పాయింట్‌ను తెర మీద ఆసక్తికరంగా చూపించాడు. భీకర యుద్ధాల తర్వాత సాధారణ ప్రజలకు సంబంధించిన ఆహార భద్రతపై ఆలోచింప చేసే విధంగా సినిమాను రూపొందించారు.

విభిన్నమైన పాత్రలతో ఆకట్టుకొనే శ్రద్ధా శ్రీనాథ్ మరోసారి బరువైన, భావోద్వేగంతో కూడిన పాత్రతో ఆకట్టుకొన్నారు. సినిమాలోని ప్రధాన సన్నివేశాలను ఆమె తన పెర్ఫార్మెన్స్ ద్వారా ఎలివేట్ చేసిన విధానం బాగుంది. కిషోర్, ఇనియన్ సుబ్రమణి ఇప్పటి వరకు తెర మీద కనిపించని పాత్రల్లో నటించడమే కాకుండా మెప్పించారు. ఈ పాత్రల డెప్త్ ఇంకా ఉండి ఉంటే.. కల్కి జోనర్‌లో బెటర్‌గా ఉండేదనిపిస్తుంది. ఇతర పాత్రల్లో నటించిన వారంతా పర్వాలేదనిపించారు. టెక్నికల్ విషయాలకు వస్తే.. ఈ సినిమాకు సినిమాటోగ్రఫి, మ్యూజిక్, ఆర్ట్ విభాగాల పనితీరు హైలెట్. డిఫరెంట్ టోన్‌తో సన్నివేశాలను కే రామ్ చరణ్ అద్భుతంగా తెరకెక్కించారు. ఈ సినిమా కోసం వాడిన లైటింగ్, కలర్ ప్యాటర్న్ సీన్లను మరింత రిచ్‌గా కనిపించేలా చేసింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్ పలు సన్నివేశాలను ఎలివేట్ చేయడమే కాకుండా ఓ మూడ్‌ను క్రియేట్ చేసింది. ఆర్ట్ డిపార్ట్‌మెంట్ ఈ సినిమాకు ప్లస్ పాయింట్. అలాగే నిర్మాతలు కేఎస్ రామకృష్ణ, కే రామ్ చరణ్ అనుసరించిన నిర్మాణ విలువలు సినిమాపై వారికి ఉండే అభిరుచి, తపన కనిపించింది. ప్రొడక్షన్ వాల్యూస్ హై రేంజ్‌లో ఉన్నాయి. యుద్ధాల వల్ల ఆహార, నీటి కొరత ఏర్పడితే.. మానవుడు ఎలాంటి భరి తెగింపుకు దిగుతాడు. వారి ఆహారం ఏమౌ ఉంటుందనే విషయాన్ని భవిష్యత్‌లోకి వెళ్లి తన విజన్‌ను దర్శకుడు ప్రమోద్ ఆవిష్కరించిన తీరు ఆలోచింప చేస్తుంది. అలాగే కల్కి సినిమా రేంజ్‌లో ఆ సినిమా కంటే ముందే ఇలాంటి పాయింట్‌ను ఆయన ఆలోచించడం ఆయన టాలెంట్‌కు నిదర్శనంగా నిలిచింది. అయితే కథ, కథనాలపై మరింత కసరత్తు చేయకపోవడం ఈ సినిమాకు మైనస్ పాయింట్‌గా కనిపిస్తుంది. కల్కి తరహా జోనర్ సినిమాలను ఇష్టపడే వారికి డెఫినెట్‌గా ఈ సినిమా నచ్చుతుంది. శ్రద్ధా శ్రీనాథ్, ఇనియన్, కిషోర్ పెర్ఫార్మెన్స్ కొత్త అనుభూతిని క్రియేట్ చేస్తుంది. కొత్తదనం కోసం తపించే ప్రేక్షకులకు సినిమాలోని సన్నివేశాలు, కథ డెఫినెట్‌గా ఓ థ్రిల్‌ను అందిస్తాయి. ఈ సినిమాను థియేటర్‌లోనే చూడండి..

లు అనుకోదు.






PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com